21710880

మనసు నిలిపినవాడె పో మానవుండు
బుద్ధినెరిగిన మనుజుండె బుధజనుండు
చెప్పు మాట చేత లొకటైన శ్రేష్ఠుడగును
సత్యమును తెలుపు మాట యీ సాయిమాట
ముక్తి కోరి నరుడు ముక్కోటి దేవతల
వేడుచుండు గాని వెతలు బోవు
(కారణం) తనదులోని అహము తా చంపకున్నచో
ముక్తి యేల తానె ముక్తి కాడె.

దివ్యాత్మస్వరూపులారా!

మానవుడు యే చిన్న కార్యమును సాధించవలెనన్నను ప్రకృతిని ఆశ్రయించవలసి వస్తుంది. ఈ ప్రకృతి యెవరి సొత్తు కాదు. ఇది భగవంతుని సొత్తు. భగవంతుడు సానుకూలుడు కాకుండిన యే మానవుడు కూడను, ఎట్టి కార్యమును సాధించలేడు. ఏదో ఒక విధముగా యీ కార్యమును సాధించబూనుటకై కొందరు ప్రయత్నించినప్పుడు యిది విఫలమై పోతూ వుంటుంది. దీనికి చక్కని ఉదాహరణము రామాయణమే. భగవంతుడైన రాముని స్మరించి సీతను పొందే నిమిత్తమై రావణుడు అనేక విధములైన పాట్లు పడ్డాడు. రామానుగ్రహము లేక సీతను పొందుటకై చేసిన ప్రయత్నములన్నియు విఫలమై పోయాయి. విఫలమగుటయే కాక, తన జీవితము నాశనమును చేసుకొనుటయే కాక, తన యొక్క సంతతిని, తన బంధుబలగమును, రాజ్యమును భస్మము గావించుకున్నాడు. భగవంతుడు సానుకూలుడు కావలెనన్న అతనిని ప్రార్థించటమే ప్రధానమైన మార్గము.

మానవుని యొక్క మనసు ఒక పద్మము వంటిది. ఈ పద్మముపైన మధుకరములనే రెండు తుమ్మెదలు వాలి వుంటాయి. ఇవి రెండు పదములుగా విభజించినప్పుడు మధు, కర అని రెండు పదములు యేర్పడతాయి. మధు అనగా జలము. కరము అనగా సూర్యకిరణము. ఈ పద్మమునకు క్రింద జలము పైన సూర్యుడు యిరువురు లేకుండిన యీ పద్మము యేమాత్రము జీవించలేదు. ఈ కరమనే సూర్యకిరణము క్రిందనున్న మధు అనే జలమును పైకి తీసుకోటం తిరిగి క్రిందకు పంపటము జరుగుతూ వుంటుంది. ఈ మధుకర అనే రెండు తుమ్మెదలే రామ అనే పదములు. కనుక యీ మధురమైన యీ మధుకరమనే భగవన్నామమును ఎవరు హృదయపూర్వకముగా ప్రేమించి భావించి స్మరింతురో వారికి యే విధమైన బాధలు వుండవు. అంతేకాక భగవంతుడు వారి హృదయవాసిగా వెలుగుతాడనేది కూడను పరమ సత్యము.

217108802

మానవ జీవితమునకు మహత్తర ప్రక్రియ ఆత్మవిశ్వాసమే. ఈ నామముపైన పరిపూర్ణమైన విశ్వాసము కలిగినప్పుడే యీ నామిని పొందుటానికి సాధ్యమవుతుంది

తరువ తరువ పుట్టు తరువునన నలంబు
తరువ తరువ పుట్టు దధిని ఘృతము
తరువ తరువ పుట్టు తనువున తత్త్వంబు

అనగా రెండు చెట్టు కొమ్మలు ఒకదాని కొకటి రాపిడి జరిగినప్పుడే అందులో అగ్ని ఆవిర్భవిస్తుంది. పెరుగును చిలికినప్పుడే వెన్న మనకు సాక్షాత్కరిస్తుంది. తనువును పరిశోధనచేసినప్పుడే అందులో ఒక తత్త్వము అనే భగవన్నామము మనకు ఆవిర్భవిస్తుంది. అయితే ఈనాడు అట్టి భగవన్నామ తత్త్వమును గుర్తించేవారు చాలా తక్కువ. అనిత్యము, అశాశ్వతము అయిన ఈ జగత్ సంబంధమైన భోగ భాగ్యముల నిమిత్తమై మానవుడు తన కాలమును తన కాయమును, తన కర్మను అర్పితము గావించుకొంటున్నాడు. ఇన్ని విధములుగా శ్రమించి తాను పొందే ఫలితమేమిటో చెప్పలేక పోతున్నాడు.

నిద్దురనుండి లేచి మరి నిద్దుర పోయెడు దాక పొట్టకై
పద్దును పద్దు లేక వ్యయమందగ జేయుచు జీవితంబు నే
విద్దెల ధారపోసి అరవిందదళాక్షుని విస్మరించి యే
పెద్ద సుఖంబు పొందితివిరా ప్రతిగ యోచన చేయు మానవా!

కాలమును యీ విధముగా అపవిత్రము గావించి మనము పొందే సుఖమేమిటో మనకే తెలియకపోవుచున్నది. మానవుని యొక్క లక్ష్యమేమిటో, గమ్యమేమిటో గుర్తించుకోలేక పోతున్నాడు. ఇట్టి దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన మానవత్వమును ధరించి దాని యొక్క గమ్యమును మనము గుర్తించుకోకుండా, దాని యొక్క లక్ష్యమును మనము విస్మరించిన, మనము వర్తించిన ప్రయోజనమేమిటి? భగవంతుని నామము నిరంతరము స్మరించినప్పుడే మన హృదయము మెత్తబడి భగవంతుని పాదములు పట్టుకొనే అనగా ప్రేమలు యిందులో కుర్పడుతూ వుంటాయి. ఇట్టి నామస్మరణ లేకపోటం చేతనే హృదయము గట్టిపడుతూ అగ్నిసూటి అగుచు జీవితమును వ్యర్థము గావింప చేస్తున్నది. ఈనాటి మానవుని హృదయము మధురమైనదిగను, సున్నితమైనదిగను, మృదువైనదిగను మార్చుకోవాలి. ఇది కేవలము ఒక నామ చింతన వలన తప్ప అన్యమార్గములో యిది లభ్యము కాదు. నామ చింతన చేయుటకు యే విధమైన మార్గమునో, యే విధమైన నిష్ఠనో అనేది మనము యోచించనక్కరలేదు. ప్రేమతో కూడిన భావముతో భగవన్నామము ఉచ్ఛరించిన యిదియే అన్ని విధములైన సత్యమును పవిత్రతను చేకూరుస్తుంది. దేశకాల పరిస్థితుల ప్రభావమునకు మనము లేశ మాత్రమును లొంగనక్కర లేదు. సర్వదా సర్వకాలేషు సర్వత్ర హరి చింతనమ్ అని. భగవంతుడు సర్వవ్యాపకుడు. సర్వజ్ఞుడు. తాను లేని స్థానము కాని, తనది కాని వస్తువు కాని యీ జగత్తునందు కానరాదు. ఈ భగవంతుని నామమునకు ప్రధానమైన

217108803

కాణములు మనము విచారించాలి. **వేదములు** అనంతమైనవి. వీనిని నేర్చుటము చాలా కష్టము. ఈ అనంత వేదములనుండి ఆవిర్భవించినవే ఉపనిషత్తులు. వీటినే వేదాంతములని పిలుస్తూ వచ్చారు. ఉపనిషత్ సారమే భగవద్గీత. భగవద్గీత అనగా కేవలము భగవంతుడు పాడిన పాట. ఈ పాట భగవంతుని యొక్క నామముతో కూడినదిగా వుండాలి. సర్వవేదసారము, సర్వోపనిషద్ సారము, గీత యొక్క సారము భగవంతుని యొక్క నామమే. ఈ నామమును వుచ్ఛరించినప్పుడే వేద, ఉపనిషత్, భగవద్గీతలు కూడను మనము వుచ్ఛరించిన వారమవుతాము. సర్వోపనిషత్ సారమైన భగవద్గీతను నమ్ముకొని జీవించక దీనిని నమ్ముకొని జీవిస్తున్నాడు యీనాటి మానవుడు. కనుక భగవన్నామ మనేది కేవలము ఏదో ఒక తృప్తి నిమిత్తమై భగవంతుని అనేక నామములలో ఒకనామాన్ని మనము అనుభవించినట్లుగా భావిస్తున్నాము. కాదు కాదు. సర్వశాస్త్రముల, సర్వవేదముల యొక్క సారమే భగవన్నామము. అట్టి నామమును వినగోరి, అట్టినామమును పొందగోరి, అట్టినామమును చదువగోరి గోపికలు అనేక విధములుగా కృష్ణుని ప్రార్థిస్తూ వచ్చారు.

వేదసారమంత దీసి నాదబ్రహ్మగను మార్చి
వేణువందు తిరుగబోసి పలుకు తెనె లొలుకునటుల
పాటపాడుమా కృష్ణా పలుకు తెనె లొలుకునటుల
మాటలాడుమా ముకుంద మనసుతీరగా.

అని ప్రార్థించారు. వేదసారమంత తీసి నాదబ్రహ్మగను మార్చి, వేణువందు తిరుగబోసి, నాదబ్రహ్మముగను మార్చి పాట పాడుమా కృష్ణా పలుకు తేనె లొలుకునటుల మాటలాడుమా ముకుంద మనసు తీరగా - శ్రీకృష్ణా యీవిధముగా మాధుర్యముతో కూడిన నీ నామమును, నిజముగా మానవులు వుద్ధరింపబడకపోతున్నారంటే యిది నిజముగా ఒక దురదృష్టమనే చెప్పవచ్చు

తెలిక తెలకపోయినప్పటికి ఉపనిషత్తులు మనము పఠిస్తున్నాము. ఉపనిషత్తులు కేవలము ఒక దట్టమైన అరణ్యము వంటిది. ఈ అరణ్యములో దారి తెలియక మనము గమ్యము చేరలేము. వేదమనగా యిది శబ్దప్రమాణము. ఈ ప్రమాణమునకు యే మాత్రము ఆధారము లేదు. వేదము విష్ణు స్వరూపమని యితను అప్రమేయుడు యితడు ప్రమాణములకు లభించేవాడు కాదు. ఇంక గీత. గీత యొక్క గానస్వరూపాన్ని మనము యేమాత్రము గుర్తించటానికి ప్రయత్నించటము లేదు. ఈ గీతను మనము ఆచరించి, ఆనందించి, స్మరించి, భజించి, తరించే నిమిత్తమై అందించినది. దురదృష్టవశాత్తు మనము గీతను పారాయణము చేయుటములోనే మన కాలమునంతా వ్యర్థము గావించుతున్నాము. ఆసారమును మనము నామరూపములో మనము భజించాలి. ఇటువంటి నామస్మరణ మానవునకు అతి సులభమైనది, మధురమైనది, ఆనందమయమైనది. ఏకాంతమైన ప్రదేశములో కూర్చొని భగవన్నామమును హృదయపూర్వకముగా స్మరిస్తూవుంటే అతనియొక్క హృదయము ఆనందములో మునిగిపోతుంది.

21108804

ఇట్టి ఆనందము మరి యే విధమైన మార్గమునందు మనకు లభ్యముకాదు. నారదుడు, తుంబురుడు, మీరా, సక్కుబాయి ఇత్యాది పరమభక్తులందరు నామమునే ఆధారము చేసుకొని తమ యొక్క సంసారమనే సాగరములో నావగా మార్చుకొని గట్టు చేరారు. నామము లేని జీవితముగాని, నామము లేని పదార్థముగాని నిజమైన భక్తుడు యేమాత్రము అంగీకరించడు. రావణాసంహారము తరువాత రాముడు అయోధ్యకు వచ్చి పట్టాభిషేక సమయములో అనేక మందికి రాముడు అనేక బహుమతులు అందిస్తూ వచ్చారు. కానీ హనుమంతుని విషయములో తాను యే మాత్రము కూడను ఇటువంటి శ్రద్ధను చూపలేదు. సీత జ్ఞప్తి చేసింది.

రఘుపతి కార్యం బొడేర్చిన కపిరాజు శిఖామణి యితడయ్యా
అర్థములు పారి కాని జగముల వెలసిన హనుమత్కరుడు యితడయ్యా
పరి పరి లంకాపురమును జొచ్చిన పురమరసిన వాడితడయ్యా
పరి పరి విధముల జానకి వెదకిన అమిత పరాక్రమమండితడయ్యా.

ఇతడు కపిరాజ శిఖామణి. రామకార్యములోపల తన జీవితమునే అర్పితము గావించిన వాడు అతనికి యే విధమైన బహుమానము అందించలేదే అనింది. రాముడు చెప్పాడు. అతనికి నేను ఇచ్చే పదార్థములు నాదగ్గర లేవు. సామాన్యమైన మానవులకు యేదో అంతో యింతో పదార్థముల ద్వారా వారిని సంతృప్తి పరచవచ్చు. నా నామముతో లీనమైన హనుమంతునికి నన్ను నేనే ఇచ్చుకుంటున్నానన్నాడు. కాని సభలోపల ఇంత మందిని యీ విధముగా గౌరవించి ఒక్క హనుమంతునికి మాత్రమే యీ ప్రాకృతమైన గౌరవాన్ని అందించలేదంటే అతను చాలా నొచ్చుకోవచ్చును అనే దృష్టితోనూ ఆమె మెడలోవున్న ముత్యాల హారమును హనుమంతునికి ఇచ్చింది సీత. ఇది చాలా విలువైనది ప్రాకృతముగా. కానీ ఆమాలలోని ప్రతి ముత్యమును ఒక్కొక్కటి కొరుకుతూ కొరుకుతూ పారవేశాడు. ఆ సభలోపలనే. కాని అందరు అనుకున్నది- అయ్యో యీ కోతి బుద్ధి యెక్కడకు పోతుంది. విలువైన ముత్యములు తాను కొరకటము చెవుదగ్గర పెట్టుకోటము పారవేయటము. ఈ విధముగా చేస్తున్నాడని అందరూ నవ్వ పద్దారు. ఈ సత్యాన్ని గుర్తించిన సీత ప్రశ్నించింది. హనుమంతా నీ యొక్క భావము నేను గుర్తించితిని గాని లోకులు గుర్తించలేరు దీనికి కారణము చెప్పమని చెప్పింది. హనుమ "నా రోమ రోమము రామనామముతో నిండింది. అట్టి పరిస్థితి లోపల రామ నామము లేని యీ విలువైన ముత్యములు నాకక్కరలేదు. రాతితో సమాన మన్నాడు. కనుకనే యింతటి మహా భక్తుడై పోయి రాముని కూడను సాధించిన మహా దీక్షుడై పోయి యీ ఒక్క నామాన్ని మాత్రమే తాను కోరుతూ వచ్చాడుగానీ తాను యీ ప్రాకృతమైన పదార్థములు తాను ఆశించలేదు. నామముతో సాధ్యముకానిది లోకములో మరొక్కటి లేదు.

అయితే యీ నామమును మనము యేరీతిగా అనుభవించాలి భగవంతుని అఖండముగా వర్ణించటము చేత అతనిని అఖండముగా కీర్తించటము చేత భగవంతుడు మానవునకు మరింత దూరమై పోతున్నాడు. భగవంతుని వర్ణనల

217108805

గానీ, అతనిని కీర్తించటముగాని అతను అంగీకరించడు. సహజమైన స్థాయిలోనే భగవంతుని పొందటానికి ప్రయత్నించాలి. అతనిని మనము యే విధముగా వర్ణించాలి ఏ విధముగా పిలవాలి? ఓ బృందావన విహారీ, హే మధురాపుర విహారీ! హే దయామయా, హే కరుణానిధీ, హే కోటి సూర్యకాంతితో చేరిన స్వరూపా అని వర్ణించినంత మాత్రమున భగవంతుడు మనకు మరింత దూరమవుతున్నాడు. ఓ మిత్రుడా, ఓ ప్రియతమా, ఓ బంధుమా నా స్వరూపమా నన్ను అనుగ్రహించమని కోరినంతనే పరమాత్ముడు సమీపిస్తూ వుంటాడు. అతనినొక ప్రియునిగా మనము విశ్వసించాలి. అతనిని ఒక మిత్రునిగా మనము విశ్వసించాలి. అతనిని మనకు తోడు నీడగా వుండిన బంధువుగా విశ్వసించాలి. ఆనాటి మహర్షులు, ఆనాటి యోగులు యీ విధముగా వర్ణించటము చేతనే వందల వందల సంవత్సరములైనప్పటికిని భగవంతుడు వారిని సమీపించలేదు. గోపికలు కూడను అతను మహా చక్రవర్తి, అతను మహా గొప్పవాడు అనే రీతిగా అతనికి రాజ వేషము వేసి అతనిని అలంకారము చేసి వర్ణించలేదు. గోపాలా గోపాలా అని అతని సహజమైన నామము చేతనే అతనిని పిలుస్తూ అతనితో సంభాషణలు సలుపుతూ అతని యొక్క అండ దండలను పొందుతూ వచ్చారు. కనుక భగవంతుని వర్ణించకూడదు. కారణమేమిటి? వర్ణించినప్పుడు కొత్తవాడుగా తాను తయారౌతాడు. మనకు అతనికి అనేక జన్మలనుండి సంబంధము వుంటుండాది. అతను మనకు పాతవాడే. మనము అతనికి పాతవారమే. కొత్త వారము కాదు. మానవ అనే పదమునందే మనము పాతవారమనే అర్థాన్ని రంగపొందింప చేస్తున్నది. మా-కాదు, నవ-కొత్త కొత్తకానివాడే మానవుడు. అని చెపుతుంది. మనకు అనేక జన్మలలోపల అనేక తల్లులు, అనేక బిడ్డలు వుంటారు. ఎన్ని తల్లులను మనము కోల్పోయినామో, ఎన్ని తండ్రులను మనము కోల్పోయినామో కాని వారికి మనకు యే విధమైన సంబంధము లేదు. ఎన్ని జన్మలు ఎత్తినప్పటికిని భగవంతుడు మాత్రము ఆనాడు యీనాడు మనతోనే వున్నాడు.

మన యింటికి నూతన మిత్రుడు వచ్చినప్పుడు రండి కూర్చోండి అని అంటాము. వారికి చాపలు వేయటమో, కుర్చీలు అమర్చటమో యీ విధమైన గౌరవాన్ని మనము అందిస్తూ వుంటాము. అదే పాత స్నేహితుడైతే రారా, పోరా, కూర్చోరా అనే రీతిగా మనము యీ పదములను ప్రయోగ పెడతాము. కనుక మనము యీ గౌరవమంతా కూడను భగవంతుని మనము కొత్తవానిగా చూచుకుంటున్నాము. అదే మనలో వున్న దోషము. భగవంతుడు నీ సన్నిహిత సంబంధుడు, నీ సన్నిహిత స్నేహితుడు. అలాంటి వానిని యీ విధముగా గౌరవించటము చేత ఒరే నాకీ స్నేహము నాకక్కర లేదని వెళ్ళిపోతు వుంటాడు. మనసు విప్పి ప్రేమ చేత తనని ఆప్యాయంగా అతనిని ఆహ్వానించాలి. కనుక ప్రాచీన భక్తులందరూ కూడను భగవంతుని ఏకవచనముగా వారు అనుకుంటూ, వారు పిల్చుకుంటూ, వారు అనుభవాన్ని అనుభవిస్తూ వచ్చారు. త్యాగరాజు కూడను అట్లే రామచంద్రుని అనుభవిస్తూ వచ్చాడు

రామ నన్ను బ్రోవరా! రామ నన్ను బ్రోవరా!

217108805

ప్రేమతో లోకాభిరామ నన్ను బ్రోవరా!

అలా ఏకవచనముగానే శ్రీరామచంద్రా నన్ను బ్రోవరా యీ విధముగా ప్రేమతో బ్రోవరా అని పిలిస్తూ వచ్చాడు. రాములు కనుపించని సమయములో కూడను అతనిని ఏకవచనముతో సంబోధిస్తూ వచ్చాడు.

నిన్ను యెందు వెదకుదురా! రామ నిన్నెందు వెదుకుదురా
నిన్ను నేనెందు వెదుకుదురా!

ఎక్కడ చూచినా వుండినవానిని వెతికేది ఎక్కడరా. ఈ విధమైన ప్రేమసంబంధమైన దానిలో గౌరవము కోదీ అక్కడ యేమాత్రము లభించదు. ప్రేమ పెరుగుతుంది. గౌరవ భయములు తరుగుతాయి. అట్టి సన్నిహిత సంబంధమునే భగవంతుడు ఆశిస్తాడు. ప్రేమ లేని మర్యాదలు అక్కరలేదు. అన్నింటికిని ప్రేమనే. ఈ ప్రేమ చేత, భావము చేత నామాన్ని స్మరించటము చేత భగవంతుడు సన్నిహితుడై పోతాడు. అయితే దీని యొక్క సన్నిహిత సంబంధాన్ని మనము కొంతవరకు యోచించాలి.

నామము స్మరిస్తూ స్మరిస్తూ వుండగా తన్మయత్వుడై పోతాడు. మత్తుడై పోతాడు. వున్మత్తుడై పోతాడు. ఈ నాడు లోకములో నిరంతరము నామస్మరణ చేస్తూ భగవంతుని అనేక విధములుగా ఆనందమును అనుభవించవలెనని వారిని లోకులంతా చూచి యితడొక పిచ్చివాడని అనుకుంటారు. ఈ నాడు లోకములో పిచ్చివారు, పిచ్చివారు కానివారు కూడను సమంగానే వున్నారు. కొంత విచారించి చూస్తే పిచ్చివారే ఉత్తములుగా కనుపిస్తున్నారు. పిచ్చివానికి బాధ్యత తక్కువ. కర్మలు తక్కువ ఆచరిస్తాడు. కనుక పిచ్చివారుగాని, తెలివితేటలు కలిగిన వారికంటె పిచ్చివారే వుత్తములని గుర్తించవచ్చు. ఈ పిచ్చి అనే పదము కూడను చాలా ముద్దైన పదము. ఏదో ఆడుకుంటూ వుంటే ఏమిరా పిచ్చివాడా ఏమిట్రా నీవు చేసుకోటం అంటాడు తండ్రి. పిచ్చివాడా అనటము ముద్దైన మాటనే కాని వాడు పిచ్చివాడని అర్థము యిచ్చే మాట కాదు. ఇంకను కొడుకు నుండి జవాబు రాలేదనో లేక పిల్లవాడు ఎక్కడైనా వెళ్ళాడనో భార్య యేడుస్తుంటే పిచ్చిదానా నేడో రేపో వస్తుంది ఎందుకేడుస్తావు అంటాడు భర్త. పిచ్చిదానా అన్నంత మాత్రమున భార్యకు పిచ్చి పట్టిపోలేదు. కాని యిది ఒక ముచ్చటైన పదము ఉపయోగపెట్టుకోటము. కనుక భగవంతుని నామముతో వున్మత్తుడైన వానిని పిచ్చివాడా అని పిలవటము పిచ్చికాదిది ప్రేమతో పిల్చటము. కనుక ఎవరేమి పిల్చినప్పటికిని లోకవాక్యములకు మనము లేశమాత్రము వెరువనక్కరలేదు. మన యొక్క ప్రేమకు, మన యొక్క విశ్వాసమునకు మన యొక్క సంకల్పమునకు సరైన మార్గమును మనము వెతుక్కుంటూ పోవాలి. లోకానికి వెరుస్తే మనకు లభించేది యేముంది. ఈ విధముగా మనము లోకానికి వెరువనక్కర లేదు. ధైర్యముతో ప్రేమచే విశ్వాసముచే భగవంతుని నామస్మరణ నిరంతరము చేస్తూ రావాలి. ఈ ప్రేమ లోపల ఒకవిధమైన సన్నిహిత సంబంధ బాంధవ్యము ఏర్పడి పోతుంది మనకు. ఎటువంటి సమయమునందు భగవంతుని, లోకసంబంధమైన విషయములో మనము

యెంతో గౌరవంగా మర్యాదగా చూచుకోవాలి. కాని ఏకాంతమైన సాధనయందు అతనిని ఏకత్వముగానే మనము భావించాలి: కృష్ణుడు ఉద్ధవునికి సన్నిహిత సంబంధుడే. కాని అతనికి భయముతో గౌరవముతో కేవలము ఒక విధమైన గంభీరముతో అతనిని చూస్తూ వుండేవాడు ఈవిధముగా చూడటంచేత అతనిని సమీపించలేదు కృష్ణుడు. స్నేహితుడు మాత్రమే గాని సన్నిహితుడు కాదు. కృష్ణుడు చెప్పాడు మధురావాసులు, ద్వారకావాసులు, లోకములోని సమస్త ప్రజలు కూడను నాకు ప్రేమ పాత్రులే, నాకు ప్రేమ సమానులే కాని నా నామమును నిరంతరము స్మరించే గోపికలు మాత్రము నాప్రాణము అన్నాడు. ప్రాణసమానమునకు ప్రాణమునకు ఎంత వ్యత్యాసము వుంటుందాది యోచించండి. ప్రాణసమానులు కొన్నప్పుడు ప్రాణము కాదు. పెద్దగా వర్షము కురిసిన యెక్కడ చూచినా గాని నీరుకనుపిస్తుంటే అబ్ధిసముద్రము వలెవుండుండాది అని అనవచ్చునేగాని అదిసముద్రము కాదు. అదే విధముగానే ప్రేమ పాత్రులు గాను ప్రేమసమానులు గాను ప్రేమగాను అనే దానికి ఎంతో వ్యత్యాసము వుంటుందాది. పరిపూర్ణ ప్రేమతో నిండిన మనిషికి పదములు కేవలము ఏకవచనంగానే వస్తూ వుంటాయి. ఉద్ధవుడు యశోద దగ్గరకు వచ్చాడు. నాయనా! గోపాలుడు ఎట్లావున్నాడు మధురలో అని ప్రశ్నించింది యశోద. అమ్మా సకల శక్తి సంపన్నుడైన కృష్ణునకు యేమి కొరత, ఆ మధురాపుర వీధులచక్కగానే వున్నాడు. మునిమానస సంచారి అతనికి ఏ కొరతలు లేవు. గోపీజనవల్లభుడు అతనికి యే కష్టములు లేవు. ఆనందలోలుడు నిరంతరము ఆనందముతో తాండవమాడుతున్నాడు. ఈ విధముగా చెప్పే జవాబులు యశోదకు యేమాత్రము గిట్టలేదు. ఎవరా మధురాపురవిహారి వారిపేరు నాకక్కరలేదు. మునిమానస సంచారి ఎవరో నాకు తెలియదు. వారి క్షేమ సమాచారములు నేను ప్రశ్నించలేదు, నా గోపాలుని యొక్క క్షేమ సమాచారముకు ప్రశ్నిస్తున్నాను. గోపాలా గోపాలా అనానామము తప్ప అన్యబిరుదులు గాని, అన్యవర్ణనలు గాని ఆమె యేమాత్రము అంగీకరించేది కాదు.

కసికందులగు మాపై కంస భూపాలుండు
మదగజంబు వదల మనసెటుల ఒప్పెనో
కన్ననాటి మొదలు కష్టాల పాల్జేసి
కంటితో చూడు మా కర్మఫలమదేమో
నరరాక్షసులు చేరి పురవీధులన్ తరుమ
బాధ లెన్ని పడిరో బలరామ కృష్ణులు

బలరామకృష్ణ తప్ప ఓ భగవంతుడా ఓ సాక్షాత్ స్వరూపా యీ పదములు ఆమె యేమాత్రము వుచ్ఛరించలేదు. అనగా ఒక్క నామములో సర్వస్వము ఇమిడి వుంటున్నది.

సహజమైన నామాన్నే మనము వుచ్ఛరించాలి. సహస్రనామాలని మనము ఎన్నో నామాలు చెప్తూ వుంటాము. ఇవన్నీ కేవలము మన తృప్తి కోసము చేయునవే. వున్నది ఒకే నామము అదే గోపాలా, శ్రీరామ అనే పదములు. ఇటి సహజ నామము

217108807

తే పుట్టించిన మానవులకు సహజముగానే అతి సూక్ష్మముగానే ప్రత్యక్షమవుతాడు. భగవంతుడు. సహజ జీవులను ఉద్ధరించే నిమిత్తమై సహజనామము ధరించి సహజమైన ప్రేమతో సన్నిహితుడౌతాడు భగవంతుడు. తండ్రి గొప్ప అధికారిగా వుండవచ్చు. అతనికి గొప్ప జీతములు రావచ్చును. అతనికి అనేక భవనములు వుండవచ్చు. బ్యాంకుల్ లక్షల సంపత్తి వుండవచ్చును. కాని కుమారుడు వెళ్ళి నాకు చొక్కా కుట్టించమంటే నాన్నా నీవింత గొప్పవాడవు, నీవు లక్షాధికారి; నీకు భవనములంతా వున్నాయి; నీకెంత income వస్తుంది, నాకొక చొక్కా కుట్టిస్తావా అని అడగడు. నీకు జీతము యిస్తున్నారో లేదో నాకు అక్కరలేదు. నీకు భవనములు వున్నాయో లేదో నాకు అక్కరలేదు. నీ దగ్గర యెంత ధనము వుందో నాకు అక్కరలేదు. నాకు చొక్కా కుట్టించు అని ఒక వాక్కుతో అడిగే స్వభావము యీ భగవంతుని యొక్క నామము. భగవంతుని మనము వాక్కుతో అడగాలి. ఈ వాక్కు సంపాదించుకోటమే ప్రేమయొక్క తత్త్వము. పరిపూర్ణ ప్రేమ మనము పొందినప్పుడు ఆ వాక్కు తనంతట తానే లభిస్తుంది.

దివ్యాత్మస్వరూపులారా! మనము భగవంతుని పొందాలనుకుంటే ఏ శాస్త్రములో, యే ఉపనిషత్తులో, ఏ వేదములో, ఏ భగవద్గీతనో మనము వర్ణించనక్కరలేదు. భగవంతుడు అతి సులభ ప్రియుడు. మన ధన కనక వస్తు వాహనాదులకు లభించేవాడు కాదు. కేవలము ప్రేమకు మాత్రమే సన్నిహితుడౌతాడు. భగవంతుని పొందాలనుకుంటే అన్నివిధములైన పూజలు చేయనక్కరలేదు. ఇవన్నీ కాలమును సార్థకము చేసుకొనే నిమిత్తమై చేసే కర్మలు మాత్రమే. కర్మను పవిత్రము చేసినప్పుడు కాలము కూడను పవిత్రము చేసినవారమవుతాము. ఈ కర్మలన్నియు చిత్తస్య శుద్ధయే కర్మణః చిత్తశుద్ధిని గావించేవే గాని భగవంతుని సన్నిహితత్వము గావించేవి గావు. ప్రేమ ఒక్కటి మాత్రమే తనయొక్క సన్నిధికి చేర్చుకుపోతుంది. ఆ ప్రేమను స్వార్థరహితమైన ప్రేమగా మనము అభివృద్ధి చేసుకోవాలి. స్వప్రయోజనమైన ప్రేమగా మనము అభివృద్ధి చేసుకోరాదు. ప్రేమకు ప్రేమనే సాటి. భగవంతుడు ప్రేమస్వరూపుడు. అట్టి ప్రేమస్వరూపుని పొందటానికి ప్రేమనే ఆధారము గాని మరొకటి కాదు. ప్రకాశించే చంద్రుని మనము చూడవలెనంటే టార్చిలైట్, హారికేన్ లైట్ వేసుకొని చంద్రుని చూడనక్కరలేదు. చంద్రుని ప్రకాశము ద్వారానే చంద్రుని చూడాలి. భగవంతుడు ప్రేమస్వరూపుడు కనుక ప్రేమ ద్వారానే పొందాలి. ప్రేమలేని యజ్ఞయాగాది క్రతువులుగాని, ప్రేమలేని దానధర్మాలు తపస్సులుగాని, యివి కేవలము కృత్రిమమైనవే. కనుకనే భగవంతుని సన్నిహితంగా నిరంతరము కూడను నాలోనే వుండినవాడుగా మనము విశ్వసించాలి. భగవంతుడా నీకు నాకు ఎడబాటు లేదు. నీవు వేరు నేను వేరు కాదు. నీ ప్రేమ నాయందు నా ప్రేమ నీయందు వున్నది. ఈ రెండు ప్రేమలు కలిసినప్పుడు మనము యేకమైన వారమే గాని భిన్నమైన వారము కాము. కనుక గోపికలు యీ విధమైన నామము చేతనే ఆ భగవత్ స్వరూపాన్ని పొందగలుగుతూ వచ్చారు.

21710880ర

హే కృష్ణా

వృక్షంబుపై నీవు వర్ధిల్లు చుండిన
వల్లికనై నేను అల్లుకొందు
పుష్పంబుపై నీవు పాలుపొందు చుండిన
తుమ్మెదనై నేను తిరుగు చుందు
అనంతమైనట్టి ఆకాశమే నీవైన
చిన్ని చుక్కగ నేను చెలగు చుందు
వర సముద్రుడవే నీవై యుండిన
వాహినియై నేను ఐక్యమగుదు
మేరు పర్వతమే నీవైన పరచుకొని
పాదను నేను సెలయేరనై.

ఈ విధమైన సన్నిహిత సంబంధమును కోరినవాడే నిజమైన భక్తుడు. ఇది ఒక నామము చేత తప్పు మరొక దానితో కట్టు బడదు. కనుక నామస్మరణ. నామస్మరణ. నామస్మరణ చాలాము ఖ సులభముగా కాని ఒక విధమైన రోనిగా కాని భావిస్తూ వుంటారు. యిది అలక్ష్యముగా విస్మసిస్తూ వుంటూరు. నామము చేస్తే వచ్చే ఫలితమేమిటి? వేదము చెప్పండి, భగవద్గీతలోని శ్లోకము చెప్పండి అంటూ వుంటారు. అది చెప్పకూడదని చెప్పటం కాదు. అది కూడను ప్రేమతోనే చెప్పాలి నీవు. వేదాన్ని నీవు చదవాలని ఆలోచించినప్పుడు అందులో భగవంతుని ప్రేమ సంబంధమైన స్తోత్రములు వున్నాయనే దృష్టితో చూడాలి. ప్రేమలేనిది మనము లోకమాత్రము అంగీకరించుటకు వీలు కాదు

ప్రేమ రహిత మరుభూములలో
ప్రేమాంకురములు పెంపొంద
ప్రేమావేశములతో
ప్రేమ సుధా వర్షము వర్షింపగ
ప్రేమ నదులు ప్రవహింపగ
మురళీగానము చేయగదే
కృష్ణా గానము చేయగదే

మా హృదయాలు ప్రేమ రహితంగా వుంటున్నాయి. ఇటువంటి ప్రేమరహితమైన భూములలో పల ప్రేమ జలమును పెట్టి మెత్త పరచు. అందులో ప్రేమ మొక్కలే నాటు. ప్రేమ జలము పోయి. ప్రేమ వర్షము కురిపించు. అప్పుడు నా ప్రేమ నదులు ప్రవహించి నీలో ఐక్యమైపోతాయి. కనుక నే ప్రేమ ప్రేమ ప్రేమకు మించినది జగత్తులో లేదు. కనుక ఎన్ని విధములైన ధన ధాన్యములు భగవంతునికి అర్పితము చేసినాగాని తాను అంగీకరించడు. అది ను [illegible] అంతరార్థము. ఎన్ని విధములైన ఆభరణములు వేసినప్పటికిని

217108809

కృష్ణుడు కించిత్తైనా కూడా కదలలేదు. రుక్మిణి వచ్చింది.

పత్రమో, పుష్పమో, ఫలమో, తోయమో
భక్తి కలిగిన వానికి పసుండ
పుట సత్యమేని నీవే తులసిదళ
మునకు తూగుదువు గాక.

పత్రమో - నాదేహము నీకర్పితము. పుష్పము - నా హృదయము పుష్పము. ఫలము - నామనో ఫలము. తోయమో - నా యొక్క ఆనంద భాష్పములు. ఒక్క నామముతో నీకర్పితము చేస్తున్నాను. ఒక్కనామముచేత సర్వము అర్పితము గావించుకోవచ్చు. ప్రేమలేని అర్పితము తాను అంగీకరించడు. కనుకనే భగవంతుని ప్రేమతో నామస్మరణ చేస్తుంటే యింతకంటె మించిన సులభమార్గము యింతకంటె మరొకటి లేదు.

ప్రేమస్వరూపులారా! ప్రేమచేతనే నామస్మరణ చేత ఎటువంటి అమాయకులైనప్పటికి, మూర్ఖులైనప్పటికి, విద్వాంసులైనప్పటికి ప్రేమ సర్వుల యందు వుంటుంది. ప్రేమ సర్వజీవులయందు, వృక్షములందు ఫలించే ఫలము అప్రేమ ఫలము అయితే ఆ ఫలముపైన ద్వేషము, అసూయ, క్రోధము యిత్యాది దట్టమైన చర్మము కప్పబడి వుంటుంది. అందువల్లనే అందులోని మాధుర్యము మనకు గోచరము కావటం లేదు. ఎవరు తోలును వలచి పారవేసినప్పుడే ఆ మధురమైన సారము మనకు లభ్యమవుతుంది. కనుక రాగద్వేషాది గుణములను మనము దూరము చేసి భగవంతుని రాగమునే మనము గానము తీసుకున్నామంటే, భగవంతుని నామమే మనము ఆధారముగా తీసుకున్నామంటే భగవంతుని నీవు వెతకనక్కరలేదు. అతను సన్నిహితుడై వుంటాడు.

ప్రేమస్వరూపులారా! భగవంతుడు సర్వత్ర నిండివున్నాడు. చిన్న ఉదాహరణము. ఒక నిప్పు మనము చెంతనే పెట్టుకున్నాము. కాని దానిని మనము అలక్ష్యముగా పెట్టుకున్నాము. అలక్ష్యముగా వుండినప్పుడు ఆ నిప్పునుండి నివురు వచ్చింది. ఆ నివురు నిప్పును కప్పింది. ఆ నివురు ఎక్కడనుండి వచ్చింది. నిప్పునుండి వచ్చిన నివురే నిప్పును కప్పింది. అయితే నిప్పు లోపల వుంది. ఫూ అని వూదినప్పుడే ఆ నివురు పోతుంది నిప్పు కనుపిస్తుంది. కనుక మనయందే రత్నమనే దైవనామము ప్రకాశిస్తూ వుండాలి. ఆ నామ రత్నమనే కాంతిని మనము చూడం వలెనంటే దానిని మనము అలక్ష్యము చేశాము. అందువలననే మాయ అనే నివురు కప్పుకొంది. ఆ నామరత్నము మనలో లేక పోలేదు వుంది. ఆ మాయను దూరము పెట్టితే అదే ప్రకాశిస్తుంది. ఆ మాయను పెట్టటమే స్మరణ. ఆ నామస్మరణ చేస్తూ చేస్తూ వుంటే ఆ నివురు దూరమై పోతుంది. ఆ నామరత్నము మన కంటికి కనుపిస్తుంది. దానితో సర్వానందము మనము అనుభవిస్తాము. కనుక నామస్మరణ చేసి దైవాన్ని సన్నిహితునిగా గావించుకోటానికి సులభమైన మార్గము. అన్నిమతముల వారు కనుక అంగీకరించారు - సర్వమత సమన్వయమైనది యీ నామము. యోగము, ప్రాణాయా

217108810

మేము మన భారతీయులకు తప్ప మిగతా క్రిస్టియన్సు, ముస్లిములు, బుద్ధులు వీరెవ్వరు అంగీకరించరు. నామస్మరణ క్రిష్టియన్సు అంగీకరిస్తున్నారు. ముస్లిములు అంగీకరిస్తున్నారు. బుద్ధులు అంగీకరిస్తున్నారు. జైనులు అంగీకరిస్తున్నారు. సర్వులు అంగీకరిస్తున్నారు. వారి వారి మతానుగుణ్యముగా క్రిష్టియన్సు కూడను ఒక మాలను పెట్టుకొని నామస్మరణ చేస్తూ వుంటారు. ముస్లిములు కూడను మాలను పెట్టుకొని నామస్మరణ చేస్తూవుంటారు. సిక్కులు కూడను మాలను పెట్టుకొని నామస్మరణ చేస్తుంటారు. కనుక స్మరణే తరుణోపాయము. సర్వమత సమ్మతము. సర్వమత సమన్వయము. ఇదే మానవులందరిని ఐక్యము గావిస్తున్నది. అది సమైక్యత కల్గించే శక్తి కలది - అట్టి నామాన్ని పుచ్ఛరించి అరనిని సన్నిహితుని గావించుకొని యీ సంతోషమును అనుభవించండి. ఇది సులభ మార్గము. ఇంతకంటె సులభ మార్గము యింకొకటి లేదు-